

## 4న కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు

ఖిల్లా, జూన్1: ఈనెల 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో ఓట్ల లెక్కింపు జరిగే సీఎంసీ కళాశాల కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనెవార్ ఒక ప్రకటనలో తెలిపారు. 4న ఉదయం 6గంటల నుంచి 5వ తేదీ ఉదయం 6గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రజలు గూమ్మిగూడొద్దని, విజయోత్సవ ర్యాలీలు నిషేధించబడ్డాయని తెలిపారు. ప్రజలు సంచరించే ప్రాంతాల్లో వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా నిబంధనలు పాటించాలని వెల్లడించారు.



# పార్లమెంటు ఫలితాలపై ఉత్కంఠ!

- డిచ్‌పల్లిలోని సీఎంసీలో కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి
- కౌంటింగ్ కోసం 140 టేబుళ్లు
- విధుల్లో 700 సిబ్బందిని వినియోగిస్తున్న అధికారులు
- ఫలితాలపై అభ్యర్థులు, పార్టీ నేతల్లో టెన్షన్



నిజామాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్‌కు ఇంకా రెండు రోజులే సమయం ఉండడంతో నేతల్లో టెన్షన్ మొదలైంది. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ల నుంచి ఈవీఎంల వరకు కౌంటింగ్ చేసేందుకు ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏజెంట్ల సమక్షంలో లెక్కించేందుకు ఏర్పాట్లను చేశారు. పార్లమెంట్ రిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారి గా లెక్కించేందుకు పూర్తి ఏర్పాట్లను చేశారు. సిబ్బంది ని యామకం చేయడంతో పాటు భారీ బందోబస్తు మధ్యన ఈ ఏర్పాట్లను చేశారు. పార్లమెంట్ ఓట్ల లెక్కింపుకు సమయం దగ్గర పడగా పోటీ చేసిన అభ్యర్థులతో పాటు పార్టీ నేతల్లో ఉత్కంఠనెలకొంది. ఈ ఎన్నికల్లో మహిళలు, యువత ఎక్కువగా ఓటు వినియోగించుకోవడంతో ఫలితాల పై అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. రెండు రోజుల్లో పూర్తి ఫలితాలను ప్రకటించే అవకాశం ఉండటంతో పార్టీ నేతలు కూడా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

**● డిచ్‌పల్లిలోని సీఎంసీలో కౌంటింగ్**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఈనెల 4న డిచ్‌పల్లిలో ని సీఎంసీలో చేపట్టనున్నారు. పార్లమెంట్ ఎన్నికలు గత నెల 13న ముగియగానే మొత్తం ఈవీఎంలను నియోజకవర్గాల వారిగా సీఎంసీకి తరలించారు. పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగానే స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర బలగాల బందోబస్తు కొనసాగిస్తున్నారు. కేంద్ర ఎన్నిక ల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు ఈ ఏర్పాట్లను కౌంటింగ్ కోసం చేస్తున్నారు. సీఎంసీలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతోపాటు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈవీఎంలను లెక్కించేందుకు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

**● కౌంటింగ్‌కు 700 మంది సిబ్బంది**

ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కోసం మొత్తం 700మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఉదయం 6గంటలకే విధులకు హాజరుకావడంతో పాటు మాక్ కౌంటింగ్ నిర్వహించిన మీదట ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్లను 8గంటలకు మొదలు పెట్టనున్నారు. అవి ముగిసిన తర్వాత పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈవీఎంలను రౌండ్ వైజ్‌గా లెక్కించనున్నారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని వినియోగించడంతో పాటు కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 140 టేబుళ్లను కౌంటింగ్ కోసం ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో 10 టేబుళ్లను పోస్టల్ బ్యాలెట్లకు వినియోగిస్తారు. మిగతా 130 టేబుళ్లను ఈవీఎం కౌంటింగ్‌కు వినియోగించనున్నారు. రౌండ్‌వైజ్‌గా ఈ కౌంటింగ్‌ను చేపట్టనున్నారు. పార్లమెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి 20 టేబుళ్లను కౌంటింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఆర్మూర్, బోధన్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలకు 18 టేబుళ్లను వినియోగిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను బట్టి ఈ టేబుళ్లను కౌంటింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న నిజామాబాద్ అర్బన్, రూరల్‌కు వీటిని పెంచారు. రౌండ్‌ల వారిగా లెక్కించడంతో పాటు త్వరగా పూర్తయ్యే విధంగా ఈ టేబుళ్లను వేశారు.

**● నియోజకవర్గాల వారీగా ఫలితాల ప్రకటన**

ప్రతీ రౌండ్‌లో ఫలితాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ప్రకటించడంతోపాటు రౌండ్‌వారీగా పార్లమెంట్ సెగ్మెంట్ ఫలితాన్ని ఇవ్వనున్నారు. ఏజెంట్ల సమక్షంలో ఈ ఫలితాలను ప్రకటిస్తారు. అన్ని లెక్కించిన మీదట మళ్లీ రౌండ్‌వారిగా ఆ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలన్నీ లెక్కిస్తారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ చేపట్టి సాయంత్రం 3గంటలలోపు పూర్తి ఫలితాలను ప్రకటించే విధం గా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. డిచ్‌పల్లి సీఎంసీ పరిధిలో కౌంటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయడంతో పాటు ఎక్కువ మంది అక్కడికి రాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు చుట్టుపక్కల కూడా భారీఎత్తున పోలీసులను మొహరిస్తున్నారు. ప్రధానపార్టీల అభ్యర్థులకు సంబంధించిన ఫలితాలను తెలుసుకునేందుకు పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు తరలి వచ్చే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**● నేతల్లో పెరుగుతున్న ఉత్కంఠ..**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో ఇంకా రెండు రోజులే ఉండటంతో పోటీ చేసిన అభ్యర్థులతోపాటు పార్టీ నేతల్లో ఉత్కంఠ పెరుగుతుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ తరఫున టి.జీవన్‌రెడ్డి, బీజేపీ తరఫున ధర్మపురి అర్వింద్, బీఆర్‌ఎస్ తరఫున బా జిరెడ్డి గోవర్ధన్‌లు పోటీ చేశారు. వీరితో పాటు స్వతంత్ర పార్టీ అభ్యర్థులు కూడా పోటీ పడ్డారు. ప్రధానంగా పోటీ ముగ్గురు మధ్యనే కొనసాగింది. గత పార్లమెంట్ ఎన్నికలకు భిన్నంగా ఈ ఎన్నికలు జరగడం ఎక్కువ సంఖ్యలో మహిళలు, యువత ఓటు హక్కు వినియోగించుకోవడం వల్ల అభ్యర్థుల్లో కూడా టెన్షన్ కొనసాగుతుంది. పోలింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ కేంద్రాల వారిగా ఓట్ల వివరాల ను సేకరించిన అభ్యర్థులు మొదట కొంత గెలుపుపై ధీ మాతో ఉన్న తర్వాత మాత్రం కొంత ఆందోళన చెందుతున్నారు. కొన్ని వర్గాల ఓట్లు గంపగుత్తగా కొంత మందికే ప డటం వల్ల గెలుపు ఓటములపై ప్రభావితం చేసే అవకా శం ఉండటంతో దగ్గరి వారితో చర్చించుకుంటూ కౌంటింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. రెండు రోజులే సమయం ఉండటంతో ఏజెంట్లను నియమించడంతో పాటు కౌంటి ంగ్ కోసం ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఫలితాలు తమ కు అనుకూలంగా వస్తే విజయోత్సవాలు నిర్వహించుకునేందుకు కూడా అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అన్నిమండలాల పరిధిలో నిర్వహించేలా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. పార్లమెంట్ పరిధిలో ఎవరు గెలుస్తారో రెండు రోజుల్లో కౌంటింగ్‌లో తేలనుండగా మూడు పార్టీల నేతల్లో మాత్రం ఉత్కంఠ వీడటం లేదు.



## పనులను నాణ్యతతో చేపట్టాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, జూన్ 1: పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను నాణ్యతతో పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం సందర్శించి పనులను పరిశీలించారు. తరగతి గదులు, కిచెన్ షెడ్, నీటి సంప్, తదితర చోట్ల కొనసాగుతున్న పనులను తనిఖీ చేసి అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలను సందర్శిస్తూ పనుల తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా అన్ని పనులు పూర్తి చేయించాలని క్షేత్రస్థాయిలో చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని పనులకు ఆకంటం కలుగకుండా చూడాలన్నారు. ప్రతీ పాఠశాలలో టాయిలెట్స్, నీటి వసతి తప్పనిసరిగా ఉండాలని బడి ఆవరణ శుభ్రంగా చేయించాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



## జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

25/1, స్కిప్ హౌస్, మ్యూజియం రోడ్, బెంగళూరు 560 025.

**కన్సెషనర్ యొక్క ప్రమోటర్స్: జిఎమ్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్.**

CIN U45201KA2009PTC050109

పంతంగి టోల్ ప్లాజా (కి.మీ 60 + 650), కొర్లపహాడ్ టోల్ ప్లాజా (కి.మీ 118 + 250) మరియు చిల్లకల్లు టోల్ ప్లాజా (కి.మీ 205 + 025) ల వద్ద తేది 3 జూన్ 2024 నుండి అమలు చేయబడనున్న టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన బహిరంగ ప్రకటన.

1. ప్రజానీకానికి అందరికీ ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన NHAI అనుమతి లెటరు తేది 26.03.2024 ప్రకారం, జాతీయ రహదారి నెం. 9 (కొత్త నెం. 65) యొక్క హైదరాబాద్ విజయవాడ సెక్షన్ కి.మీ 40.00 నుండి కి.మీ 221.500 నకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రిజిల్లా పరిధి లోని పంతంగి టోల్ ప్లాజా (Chainage: km 60 + 650), నల్గొండ జిల్లా పరిధిలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా (Chainage:km 118 + 250) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎన్.టి.ఆర్ జిల్లా పరిధిలోని చిల్లకల్లు టోల్ ప్లాజా (Chainage:km 205 + 025) ల వద్ద వినియోగదారుని ఫీజు యొక్క వార్షిక సవరణ దిగువ తెలిపిన విధంగా తేది 3 జూన్ 2024 నుండి వర్తించును.

(Amount in Rs.)

| వాహనం రకం | (60 + 650 కి.మీ) గ్రామం - పంతంగి | | | (118 + 250 కి.మీ) గ్రామం - కొర్లపహాడ్ | | | (205 + 025 కి.మీ) గ్రామం - చిల్లకల్లు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | సింగిల్ జర్నీ | రిటర్న్ జర్నీ | నెలసరి పాస్ (50 ట్రిప్స్) | సింగిల్ జర్నీ | రిటర్న్ జర్నీ | నెలసరి పాస్ (50 ట్రిప్స్) | సింగిల్ జర్నీ | రిటర్న్ జర్నీ | నెలసరి పాస్ (50 ట్రిప్స్) |
| కార్, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటారు వాహనం | 95 | 145 | 3200 | 130 | 195 | 4335 | 110 | 160 | 3610 |
| లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం లేదా మిని బస్ | 150 | 230 | 5055 | 205 | 310 | 6880 | 170 | 255 | 5700 |
| బస్ లేదా ట్రక్ (2 యాక్సిల్) | 315 | 470 | 10455 | 430 | 640 | 14265 | 355 | 530 | 11785 |
| హెచ్‌సిఎమ్/ఇఎమ్‌వి లేదా మల్టి యాక్సిల్ వాహనం (ఎమ్ఎవి) (3 నుండి 6 యాక్సిల్) | 485 | 725 | 16155 | 665 | 995 | 22120 | 545 | 820 | 18215 |
| పెద్ద వాహనాలు (7 లేదా మరిన్ని యాక్సిల్స్) | 605 | 910 | 20225 | 825 | 1240 | 27525 | 685 | 1025 | 22810 |
| టోల్ ప్లాజాకు 20 కి.మీ సరిహద్దు పరిధిలో నివసిస్తున్న మరియు నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక కారు/జీపు/వాన్ వాహనాలకు 2024-25 సం॥ నకు గాను రూ. 340/- నెలసరి పాస్ వర్తిస్తుంది. | | | | | | | | | |

2. పైన పేర్కొనబడిన రేట్లు
   i) పంతంగి టోల్ ప్లాజా వద్ద 45.45 కి.మీ రహదారి పొడవు మరియు 51.60 కోట్ల ఖర్చుతో నిర్మించిన 4 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 49.45 కి.మీ పొడవునకు వర్తించబడును.
   ii) కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 67.130 కి.మీ రహదారి పొడవు మరియు 60.00 కోట్ల ఖర్చుతో నిర్మించిన 5.15 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 72.280 కి.మీ పొడవునకు వర్తించబడును.
   iii) చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 50.780 కి.మీ రహదారి పొడవు మరియు 62.22 కోట్ల ఖర్చుతో నిర్మించిన 9 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 59.780 కి.మీ పొడవునకు వర్తించబడును.
3. పైన పేర్కొన్న టోల్ ప్లాజాల వద్ద దిగువ తెలిపిన రాయితీలు వర్తింపబడును.
   i) తిరుగు ప్రయాణానికి సంబంధించి టికెట్ కొనుగోలు చేసిన సమయం నుండి 24 గంటల సమయం వరకు అన్ని రకాల వాహనాలకు రుసుములో 25% మినహాయింపు వర్తించును.
   ii) నెలసరి పాస్ తీసుకున్న వాహన దారులు పాస్ ధర చెల్లించిన దగ్గర నుండి ఒక్క నెలలో 50 లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ట్రిప్పులు వాడుకునే అన్ని రకాల వాహనాలకు రుసుములో 33% మినహాయింపు వర్తించును.
   iii) టోల్ ప్లాజా కు 20 కి.మీ పరిధిలో నివసిస్తూ నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక వాహనాలకు ఒక్క కాలెండరు నెలకు నెలసరి పాస్ రేటు రూ.340/-
4. టోల్ రుసుము మినహాయింపు ఇచ్చిన వాహనాల యొక్క లిస్టు తేది: 06.06.2012 న ఫీ నోటిఫికేషన్‌లో ఇవ్వబడింది.
5. పరిమితికి మించి బరువు కలిగిన వాహనాలపై పది రెట్లు అదనపు ఫీజు వర్తించును మరియు అదనపు బరువు ను తీసివేసిన తరువాతే రహదారిపై సదరు వాహనమును అనుమతించబడును.
6. తేది: 09.10.2009 నాటి కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం కన్సెషన్ పీరియడ్ 2035 సం. వరకు కొనసాగబడును. కన్సెషన్ అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిన పిమ్మట టోల్ ఫీజు 40% కు తగ్గించబడును.
7. తేది:06.06.2012 న గెజిట్‌లో ప్రచురించబడిన ఫీ నోటిఫికేషన్, తేది 26.03.2024 న NHAI చే అనుమతి పొందిన టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణ రేట్లకు సంబంధించిన లెటరు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క ఇతర నిబంధనలకు http://nhtis.org ను చూడగలరు.
8. ఏదైనా సమాచారం/ఫిర్యాదులు/సలహాల నిమిత్తం ఈ దిగువ తెలిపిన పేరు మరియు చిరునామాలో సంప్రదించగలరు:

| | కన్సెషనర్ | ఇండిపెండెంట్ ఇంజనీర్ | NHAI యొక్క PIU |
|---|---|---|---|
| ప్రతినిధి పేరు | శ్రీ. కెవియస్‌యస్ శ్రీకాంత్ | శ్రీ. వి.ఎస్.ఎస్. సాయికుమార్ సీతంశెట్టి | శ్రీ. పి. నాగేశ్వర రావు |
| చిరునామా | మెస్సర్స్. జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రై. లి. టోల్ ప్లాజా - 2, కి.మీ 118+250, కొర్లపహాడ్ గ్రామం కేతెపల్లి మండలం నల్గొండ జిల్లా తెలంగాణ - 508 211. | మెస్సర్స్. అర్వీ అసోసియేట్స్ ఇం.నం. 1-2-270-103/B/7, 1వ అంతస్తు, కృష్ణానగర్ కాలనీ, రోడ్ నం. 03, సూర్యాపేట్, తెలంగాణా - 508213. | నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవే) ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, 25ఎ అండ్ 28ఎ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), కాలేజ్ పార్క్ క్యాంపస్ రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ. |
| మొబైల్ నెం: | + 91-7318082840 | + 91-8121003908 | +91-9437037066 |

a) గెజిట్ల నేం.జి ఎస్ ర్ (298E): ఫాస్టాగ్ లేని మరియు చెల్లుబాటి కానీ వాహనములు ఫాస్టాగ్ లైన్ లోకి ప్రవేశించిన ఎడల, ఆ వాహన వర్గానికి చెల్లుబాటు అయ్యే రెండింతల రుసుము చెల్లించవలెను. ఫీ రూల్ 4 యొక్క ఫీ సబ్ రూల్ (2) ప్రకారము.

b) NHAI/12013/CO/2019-20/147464: భారతదేశం మొత్తంలో టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్ మరింత చొచ్చుకుపోవడం మరియు విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రారంభించడానికి, రిటర్న్ ఛార్జీల తగ్గింపు వంటి టోల్ ప్లాజాపై వర్తించే అన్ని రాయితీలు/ తగ్గింపు, స్థానిక మినహాయింపు ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లించే టోల్ చెల్లింపులకు పరిమితం చేయబడుతుంది.

GMR GROUP - HVE / 9-I / PREM ASSOCIATES - TEL

## మౌనికను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి



మౌనికను అభినందిస్తున్న మంత్రి

డిచ్‌పల్లి,జూన్ 1:ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన మౌనిక ఇటీవల శ్రీలంకలో జరిగిన అండర్-20 టెన్నిస్ బాల్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో 6దేశాలు పాల్గొన్నాయి.మౌనిక కోచ్ లతిఫ్ ఉద్దిన్ ఆధ్వ ర్యంలో గోల్డ్ మె డల్ సాధించిన మౌనిక మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి 50వేలనగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈకార్యక్ర మంలో ఎమ్మెల్యే డా.భూ పతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, విండో ఛైర్మన్ రాం చందర్ గౌడ్, ధర్పల్లి సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి


### కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
## తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

» గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్

» గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్యలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

### ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

» బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వులుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

» నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

# ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

**గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?**

» 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక

» రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్ట్ కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



**కేసుల వివరాల సేకరణ..**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

**మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..**

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా... అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు... భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా... చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

### విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

### మమ్మల్నెందుకు పిలవలేదు!

» సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న

» ట్యాంపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహ ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

### పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎన్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

### డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డిబార్

● డిగ్రీ పరీక్షల్లో 627మంది విద్యార్థులు గైర్హాజరు

డిచ్‌పల్లి, జూన్ 1: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో శనివారం ఉదయం జరిగిన డిగ్రీ 6వ సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్ష, మధ్యాహ్నం జరిగిన 1వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు, నిజామాబాద్ ఇందూరు ఉషోదయ మహిళ డిగ్రీ కళాశాలలో ఒకరు డిబార్ కాగ, బోధన్ ఎస్వీ పరీక్ష కేంద్రంలో చూచి రాతలకు పాల్పడుతు మరొకరు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ. ఘంట చంద్రశేఖర్ తెలిపారు.ఉమ్మడి నిజామాబాద్ పరిధిలోని 38పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన పరీక్షలకు 7642 అభ్యర్థులకు గాను 7212 మంది హాజరుకాగ 430 విద్యార్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం నిర్వ హించిన పరీక్షలకు 3798 మంది విద్యార్థులకు గాను 3599 పరీక్ష కు హాజర య్యారని, 197మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 4ప్రత్యేక స్క్వాడ్ బృం దాలు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి లోని పలు పరీక్ష కేంద్రాలను ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ అతీక్ సుల్తాన్ గోరి లు తనిఖీలు చేశారు

### బోధన్ కోర్టులో చట్టాలపై అవగాహన



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్1: బోధన్ కోర్టులో శనివారం రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య ఆదేశాల మేరకు కోర్టులో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్‌రావు భారతీయ న్యాయ సంహిత చట్టం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ్మయ్య వివరించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత గురించి వివరించారు. భారతీయ సాక్ష అధినీయం న్యాయం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూసర్ చిద్రవు రాణి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు జయేష్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు,ఎక్సైజ్ అధికారి పవన్‌గౌడ్, కోటగిరి ఎస్ఐ సందీప్, రుద్రూర్ ఎస్ఐ అప్పారావు, బోధన్ టౌన్ ఎస్ఐ రామారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాబు, ఎండీ ఇలియాజ్, బాబురావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వందన, కోర్టు సిబ్బంది, కానిస్టేబుళ్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

ఏర్గట్ల,జూన్ 1: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ సోనియా గాంధీ పదేళ్లయినప్పటికి నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చా లని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకు మార్ తెలి పారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సీఎం కావాలని ఏర్గట్లలో కట్టిన మూడుపును సీఎం చేతుల మీదుగా విడిపిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు పాల్గొ న్నారు.

● నేడు రాష్ట్ర అవతరణ వేడుకలు

**డిచ్‌పల్లి:** మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8గంటల కు రాష్ట్ర అవరతణ వేడుకలకు అంగరంగ వైభోపేతంగా నిర్వహన ఉం టుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావలని తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో రవీందర్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు తెలం గాణ ఉద్యమ కారులు హాజరుకావలని పిలుపునిచ్చారు.

● దశాబ్ది ఉత్సవాలు ఏర్పాట్లు పూర్తి

**కోటగిరి:** కోటగిరి ఉమ్మడి మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఉదయం జాతీయ జెండాను ఎగురవేసి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఎంపీడీవో మనోహర్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగ్

● తమ పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ ఛాలెంజ్‌లు
● రసవత్తరంగా జహీరాబాద్ పార్లమెంట్ స్థానం?
● క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రా చర్చలు
● గెలుపుపై ఎవరి ధీమా వారిదే

బాన్సువాడటౌన్, జూన్ 1: నేడు ఎక్కడ చూసినా ఎలక్షన్ బెట్టింగ్‌ల జోరు సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళకాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగ్ బంగార్రాజులు సందడి చేస్తున్నారు. ఏపార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, ఏ పార్టీ అభ్యర్థి ఎంత మెజార్టీతో గెలుస్తాడోనని పందెం కాస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. ఓటర్లు తీర్పు ఎవరి పక్షాన ఇచ్చారో మరో మూడు రోజుల్లో తేలనుంది. జూన్ 4న జరిగే ఎన్నికల ఫలితాల్లో విజయం ఎవరిని వరిస్తుందో ఎవరిని దూరం పెడుతుందో వేచి చూడాల్సిందే. కానీ కొంత మంది ఔత్సాహికులు మాత్రం అప్పటి వరకు ఎదురుచూడలేక పోతున్నారు. ఫలితాలకు ముందే తమతమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఫలానా పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ జోష్యం చెబుతున్నారు. మొన్నటి వరకు ఐపీఎల్ బెట్టింగ్, తాజాగా ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌ల దందా జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే ఈ బెట్టింగ్ దందా పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకింది. పల్లె ప్రజలు తమ పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ ఘంటాపథంగా చెబుతూ ఛాలెంజ్‌లు విసురుతున్నారు. ఎవరైనా బెట్టింగ్ కాసే వారు ఉంటే ముందుకు రావాలని, నమ్మకమున్న వ్యక్తుల వద్ద ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు జరుపుతున్నట్లు సమాచారం.

● రసవత్తరంగా జహీరాబాద్ ఎంపీ స్థానం?

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ జహీరాబాద్ స్థానం రసవత్తరంగా మారింది. ఇక్కడ జహీరాబాద్, అందోల్, నారాయణ్‌ఖేడ్, జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డిలతో కలిపి మొత్తం 7నియోజకవర్గాలున్నాయి. ప్రధానంగా మూడు పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. ఈ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ నుంచి గాలికుమార్, బీజేపీ నుంచి బీబీపాటిల్, కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కార్‌లు పోటీ పడ్డారు. కానీ ఎన్నికల ఫలితాలలో మాత్రం జహీరాబాద్ పార్లమెంట్ స్థానం అత్యంత కీలకంగా మారింది.

● క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రా చర్చలు

పార్లమెంట్ ఎన్నికలు జరిగినతర్వాత క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రాచర్చలు జరుగుతున్నాయి. ఒకపార్టీలో ఉంటూ తమకుఅనుకూల ంగా ఉన్న ఎంపీ అభ్యర్థులకే ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్రాస్ ఓటింగ్ ఏపార్టీకి విజయం తెచ్చిపెడుతుందో ఫలితాల వచ్చేవరకు వేచిచూడాల్సిందే.

● బెట్టింగ్ రాయుళ్లపై చర్యలు ఉండేనా?

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ముందు బెట్టింగ్‌రాయుళ్లు తమ జోరును పెంచినట్లు తెలుస్తోంది. తాము అనుకున్న అభ్యర్థి గెలుస్తాడని పందెం కాస్తున్నట్లు సమాచారం. కానీ ఈ పందెంలో సామాన్య ప్రజలు చతికిలబడుతున్నారు. అప్పులు చేసి మరీ పందెం కాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ , బీజేపీ , కాంగ్రెస్ నాయకులు తమ పార్టీకి చెందిన అభ్యర్థే గెలుస్తాడంటూ ప్రధాన పార్టీల నాయకులు ఒకరికొకరు ఛాలెంజ్‌లు విసురుకోవడంతో పాటు బెట్టింగ్‌కు పాల్పడుతన్నట్లు సమాచారం.బెట్టింగ్‌లకు పాల్పడటం వల్ల ఇళ్లు గుల్ల చేసుకున్న వారు కోకొల్లలు. అలాంటి పందెం ఉచ్చులో సామాన్యుడు పడకుండా బెట్టింగ్ రాయుళ్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


### పాఠశాల బస్సులు ఆర్టీఏ నియమ,నిబంధనలు పాటించాలి




బోధన్‌లో బస్సులను తనిఖీ చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్1: ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం ప్రచురితమైన స్కూల్ బస్సులతో భద్రం అనే కథనానికి అధికారులు స్పందించారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తమైన ప్రైవేటు పాఠశాలల బస్సులను ఫిట్‌నెస్ కోసం బస్సులను కార్యాలయాలకు తీసుకురావాని ఆదేశించింది. బస్సులను పరిశీలించాకే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ అందజేస్తామన్నారు. కార్యాలయాలకు రాని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ప్రతి బస్సులో ఒక అత్యవసర ద్వారం కల్పించాలి. బస్సు ఫుట్ బోర్డుపై మొదటి మెట్టు భూమి నుండి 325ఎంఎం ఎత్తును మించి రాదు. బస్సులో విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వీలుగా బస్సు ముందరి మెట్లకు సమానంగా రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. యాజమాన్యం, పేరెంట్స్ కమిటీ సమన్వయంతో బస్సు బయల్దేరు స్థలం నుండి గమ్యస్థానం వరకు ప్రతి రోజు తమవంతు వారిగా ఒక టీచర్, పేరేంట్ బస్సులో ప్రయాణించేలా చూడాలన్నారు. బస్సు వెనుక భాగంలో కూర్చుని విద్యార్థుల సంరక్షణను చూడాల్సి ఉంటుంది. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు బస్సు అటెండర్ బస్సు దగ్గరగా నిలబడి విద్యార్థులు బస్సు నుండి సురక్షితంగా దిగేలా చూడాలన్నారు. బోధన్ డివిజన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెట్ కోసం బోధన్ ఆర్టీఏ కార్యాలయానికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్న బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు జారీ చేయబడతాయన్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు తిరిగితే బస్సులు సీజ్ చేస్తామన్నారు. లు పాఠశాల బస్సులు ఆర్టీఏ నియమ, నిబంధనలు తప్పనిసరి పాటివాలని బోధన్ ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కప్పల వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా



పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్‌లు

భీమ్‌గల్‌రూరల్,జూన్1:మండలంలోని బెజ్జోర గ్రామశివారులోని కప్పాలవాగు నుంచి సుమారు 15రోజుల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ఇసుక మాఫియా అవతరమెత్తి అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. ప్రభు త్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల్లో సంపాదిస్తున్నారు. రాత్రిళ్లు కప్పాల వాగు నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా జేసీబీ సహ యంతో ఇసుకను గట్టుకు చేరుస్తూ టిప్పర్‌ల ద్వారా ఆర్మూర్, కామారెడ్డి, తదితర ట్రాక్టర్‌లకు యధేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై నిల్వ పెట్టిన తహసీల్దార్ శ్రీలత పోలీసుల సహకారంతో శుక్రవా రం అర్ధరాత్రి బెజ్జోర గ్రామ శివారులోని కప్పాలవాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్న ఎనిమిది ఇసుక ట్రా క్టర్‌లను ఎస్సై హరిబాబు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

### చేపూర్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



చేపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

ఆర్మూర్‌రూరల్, జూన్1: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చేపూర్‌లోని ఉన్నత పాఠశాలకు చెందిన 2001-02 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా తమకు విద్యను బోధించిన అప్పటి గురువులు రాంకిషన్‌రావు, మట్ట గంగాధర్, రాజేశ్వర్‌రెడ్డి, బి.గంగారాంలను విద్యార్థులు సన్మానించారు.తమబ్యాచ్‌లో ఉద్యోగాలు సాధించిన చైతన్యశాంతి, సురేష్, శ్రీకాంత్‌లను తోటి విద్యార్థులు సన్మానించారు.ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

### పాఠశాలల్లో నాణ్యత పనులు చేయించాలి

● స్పెషల్ ఆఫీసర్ యోహాన్

డిచ్‌పల్లి,జూన్ 1: మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి యోహాన్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్‌తో కలిసి యోహాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన పనులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే పను లు చేయిచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యుత్ కనెక్షన్ మంచి నీటి వసతి, కార్యక్రమాలను ఈ నెల 12లోగా పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్‌లు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పనులను కార్యదర్శులు, వీవోలు ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని, ఎంఈవో రాజగంగారాం కు తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ ట్రాలీ కింద పడి బాలిక మృతి



మృతి చెందిన బాలిక కల్పిత

భీమ్‌గల్‌రూరల్, జూన్1: భీమ్‌గల్ మండలంలోని పురాణిపేట్ గ్రామంలో విషాదం నెలకొంది. నిలిపి ఉన్న ట్రాక్టర్ కింద పడి బాలిక మృతి చెందింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పురాణిపేట్ గ్రామానికి చెందిన బ్రహ్మరౌతు సంతోష్ ఎరువులు నింపేందుకు ట్రాక్టర్‌ను తన ఇంటి వద్ద నిలిపి ఉంచాడు. పెద్ద కూతురు కల్పిత(10) ఎరువులు నింపేందుకు నిలిపి ఉంచిన ట్రాక్టర్‌పైకి ఎక్కి ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారి ట్రాక్టర్ ముందుకు కదిలింది. భయపడిన బాలిక ట్రాక్టర్‌పై నుంచి కిందికి దూకడంతో కదులుతున్న ట్రాక్టర్ వెనుక భాగం టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. బాలిక మృతితో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

### వరదకాలువలో పడి యువకుడి ఆత్మహత్య



మృతుడు సుధాకర్(34)

మోర్తాడ్, జూన్1: మండలంలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన కూరగాయల సుధాకర్(34) అనే యువకుడు వరదకాలువలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతుడు కొంత కా లంగా తాగుడికి బానిసై మానసిక స్థితి బాగులేక శుక్రవారం రాత్రి ఇంటి నుంచి నుంచి వెళ్లిపోయి మోర్తాడ్ గ్రామ శివారులో వరద కెనాల్ నీటిలో పడి చనిపోయాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టు మా ర్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామ ని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు సర్వం సిద్ధం



• రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరయ్యే అతిథుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లా సమీకృత కలెక్టరేట్ సిద్ధమైంది. ఆదివారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో రాష్ట్ర 10వ అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేరకు కలెక్టరేట్ ప్రాంగణంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం ఉదయం 8.45 నిమిషాలకు నగరంలోని వినాయక్‌నగర్‌లో గల అమరవీరుల స్థూపానికి కలెక్టర్ నివాళులర్పిస్తారు. అనంతరం ఉదయం 9గంటలకు సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించిన అనంతరం అవతరణ దినోత్సవ సందేశాన్ని ఇస్తారు. ఈ మేరకు జిల్లా అధికారులు నూతన కలెక్టరేట్‌లో షామియానాలు, కుర్చీలు, టెంట్లు వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



• విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న మున్సిపల్ కార్యాలయ భవనం



• జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యుత్ వెలుగులు



• కలెక్టరేట్ ఎదుట విద్యుత్ కాంతులు



• కలెక్టరేట్‌లో ఏర్పాట్లు..



# రాష్ట్రంలో 13 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

• బీఆర్ఎస్ పాలనలో అన్నీస్కాములే..

• రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నిజామాబాద్‌అర్బన్, జూన్1: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 సీట్ల వరకు గెలుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌కు శనివారం వచ్చిన ఆయన కాంగ్రెస్‌పార్టీ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం 1200 మంది త్యాగాల ఫలితమే ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చి రేపటితో పదేళ్లు పూర్తవుతాయని ఆయన అన్నారు. మొదట రాష్ట్రం ఏర్పడినప్పుడు అప్పటి సీఎం కేసీఆర్ సోనియాగాంధీతోనే రాష్ట్రం ఏర్పడిందని అన్నారన్నారు. ఆయన పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. చేపలు, గొర్రెలతోపాటు అన్నిపథకాల్లో అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఈ దఫా బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఆ పార్టీ మొత్తం స్కాములతో నిండిపోయిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లపాలనలో ధరణి స్కామ్, గొర్రెల స్కామ్, లిక్కర్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్ స్కామ్‌లతోపాటు ఇంకా ఎన్నోస్కామ్‌లు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు ఉండదని ఆ పార్టీలో ముగ్గురో ఆరుగురో ఎమ్మెల్యేలు మిగులుతారన్నారు. నిజామాబాద్ ఎంపీగా కవితను గెలిపిస్తే లిక్కర్ దందాతో ఢిల్లీలో పరువు తీసిందని ఆయన విమర్శించారు. బీజేపీ నేతలు పదేళ్ల పాలనలో ఏం చేయలేదని ఆరోపించారు. ఈ పదేళ్లలో రాముడు పేరుతోనే ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. ప్రముఖ కవిఅందెశ్రీ రాసిన గీతంపై, లోగోపై కేటీఆర్ ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల నిర్బంధంగా పాలన చేశారని ఆయన విమర్శించారు. ఎంపీగా ఉన్న తనను కూడా ఏనాడు కేసీఆర్ కలవనివ్వలేదని ఆయన విమర్శించారు. 6నెలల కాంగ్రెస్ పాలనలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆర్‌ఆర్ఆర్ టాక్స్ అంటూ విషప్రచారాన్ని బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే ఉత్తరం, దక్షిణం అని తేడా లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పారదర్శకత పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కేసీఆర్ అన్నివర్గాలతోపాటు జర్నలిస్టులను కూడా మోసం చేశారని ఆయన విమర్శించారు. జిల్లాలో ఉన్న రోడ్ల పనులన్నీ పూర్తి చేసి కొత్త పనులకు అనుమతులు ఇస్తామన్నారు. బోధన్ చక్కెర కర్మాగారాన్ని పునఃరుద్ధరిస్తామని తెలిపారు. సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, కేశవేణు, మునిపల్లి సాయిరెడ్డి, శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

## మంత్రికి ఘనస్వాగతం

ఇందల్వాయి, జూన్1: హైదరాబాద్ నుండి నిజామాబాద్ వస్తున్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంత్రి కోమటిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్నందున రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

ఖిల్లా, జూన్1: నగరంలోని ఓ రైస్‌మిల్లులో భారీగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని 1వ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల మిర్చీకంపౌండ్ ప్రాంతంలోని ఓ రైస్‌మిల్లులో పీడీఎస్ బియ్యం రీసైకిలింగ్ చేస్తున్నారన్న సమాచారంతో శనివారం అధికారులు రైస్‌మిల్లుపై దాడి చేయగా అక్కడ పీడీఎస్ బియ్యం సుమారు 400 క్వింటాళ్లకు పైగా నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయమై స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని కేసు నమోదు కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఇంతవరకు అప్పగించకపోవడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇదేవిషయాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి వివరణ కోరగా సమాచారం వెల్లడించలేదు.

## ఘనంగా హనుమాన్ జయంతి

నిజామాబాద్‌అర్బన్, జూన్1: నగరంలోని పలు ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్‌హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, అభిషేకం, సింధూర అలంకరణ పూజా, సహస్రపత్రార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు. నగరంలోని రోకడ హనుమాన్, నీరుగొండ హనుమాన్, నల్లహనుమాన్, చీర్‌హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.